క్లుప్తంగా

మండలం సాధించే వరకు పోరు ఆగదు



గట్టుఇప్పలపల్లిలో దీక్షలో కూర్చున్న నేతలు

తలకొండపల్లి: మండలానికి కావాల్సిన అన్ని వనరులు గట్టుఇప్పలపల్లి గ్రామానికి ఉన్నాయని జేఏసీ చైర్మన్ మొక్కురాల అశోక్ గౌడ్ అన్నారు. అన్ని అర్హతలున్నా మండలంగా ఎందుకు ప్రకటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ఆ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి పదమూడో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ ఎదుల శరత్‌చంద్ర, ఎల్లయ్య, నారయ్య, శేషు నాయక్, రాజు నాయక్, యాదగిరి, సురేశ్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక ఎల్లయ్యకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.60 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం ఎల్లయ్యకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కేఎస్‌ఆర్ సేవాదళం అధ్యక్షుడు బాబా అందించారు. కార్యక్రమంలో నాయకులు ఫరీద్, కొండల్, శ్రీనివాస్, మహేశ్, నరేశ్, శ్రీను, రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి తోడ్పాటు



కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న శివమాలధారణ భక్తులు

ఆమనగల్లు: పట్టణానికి చెందిన ఇందూరి మహేశ్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆమనగల్లులో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను శివమాల ధారణ భక్తులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి తల్లిదండ్రులు మల్లేశ్, యాదమ్మలకు రూ.22 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో శ్రీను, సాయిలు, ఎన్.శ్రీను, జగన్, అశోక్, కుమార్‌గౌడ్, ప్రశాంత్, శ్రీను, దుర్గాప్రసాద్, దేవరాజు, రాజశేఖర్, సత్యం, నరేశ్, బాలు, శివ, మహేశ్, రమేశ్, మహేందర్, అమర్, కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు



విద్యార్థులకు బూట్లు, బెల్టులు అందజేస్తున్న ఐలయ్య

తుర్కయంజాల్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య అన్నారు. బుధవారం ఆయన పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని శ్రీశ్రీనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నూతనంగా వాటర్ ప్యూరిఫైడ్‌ను(నీటి శుద్ధీకరణ ప్లాంట్) ఏర్పాటు చేయించారు. అదేవిధంగా విద్యార్థులు షూస్, బెల్ట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు తావునాయక్, ఏఈ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



వెంకటయ్య

తలకొండపల్లి: సీపీఎం వెంకట్రావ్‌పేట్ గ్రామ శాఖ కార్యదర్శిగా కానుగుల వెంకటయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు మండల పరిధిలో సీపీఎం మహాసభలను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మెజార్టీ నాయకులు వెంకటయ్యను గ్రామశాఖ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అనేక ప్రజా సమస్యలున్నాయని తెలిపారు. వాటిపై నిరంతరం పోరు చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఏరియా కమిటీ సభ్యుడు శివ శంకర్, గ్రామ శాఖ సభ్యులు వెంకటయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


బుగ్గ జాతరకు సర్వం సిద్ధం



రంగులతో ముస్తాబు చేస్తున్న ఆలయం



సెలయేటిలో కొలువైన స్వామివారు



ఆలయంలో శివలింగం

- ఈ నెల 15 నుంచి రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం
- పదిహేను రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

మంచాల: కార్తీకమాసంలో వచ్చే ఆరుట్లలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఉత్సవాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ నెల 15 శుక్రవారం ప్రారంభమై డిసెంబర్ 1వ తేదీ ఆదివారం వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. 15 రోజుల పాటు జరిగే ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఇప్పటికే ఆలయాన్ని అందమైన రంగులతో అలంకరించారు. ప్రత్యేకంగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి పుణ్యస్నానాలు ఆచరించడానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. స్నానాల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో

ఈ ఏడాది బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గతంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కొనసాగించే వారు. ఈసారి కొత్తగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయ సందర్శనతో పాటు ఉత్సవాల నిర్వహణపై దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ప్రత్యేకంగా వ్రతాలు

ఏటా కార్తీక పౌర్ణమికి ప్రారంభమై 15 రోజుల పాటు నిర్విరామంగా సాగే ఈ జాతరకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. స్వామి వారికి ప్రత్యేకంగా వ్రతాలు, పూజలు నిర్వహిస్తారు. కార్తీక దీపారాధన, యాగాలు, తులసీపూజ వంటి కార్యక్రమాలను భక్తితో చేపడుతారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం

జాతరకు నగరంలోని మలక్‌పేట్ నుంచి బస్సులో(277) ఇబ్రహీంపట్నం చేరుకోవాలి. అక్కడ నుంచి ప్రత్యేకంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర పేరుతో ఆర్టీసీ బస్సులు నడిపిస్తారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు.

ఆలయ విశిష్టత

ఇది చాలా పురాతనమైన దేవాలయం. ఆనాటి రాచకొండ రాజ్యాన్ని పాలించిన రేచర్ల పద్మనాయక వంశస్థులైన సింగ భూపాలుడి కాలం నాటిదని చరిత్ర చెబుతుంది. ఊరికి దూరంగా పచ్చని పంట పొలాల మధ్య ఆహ్లాదకరమైన ప్రాంతంలో ఆలయం ఉంది. ఇక్కడ తూర్పు నుంచి పడమర వైపు ప్రవహిస్తూ దక్షిణ వైపు సెలయేరు పారుతుంది. ఇక్కడ స్నానాలు చేస్తే పాపాలు తొలగిపోయి, పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. సెలయేటిలోనే బుగ్గ రామలింగేశ్వర స్వామి వెలిశాడు. సికింద్రాబాద్ మెట్టుగూడ వాసి వడ్డెపల్లి నర్సింహబాబా ఇక్కడ దైవ దర్శనానికి వచ్చాడు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనంతరం ఆకర్శితుడై గుట్టపైనే కబీర్ దాస్ కుటీరాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అందులో ఉంటూ 1989 నవంబర్ 14న సమాధి అయ్యారు. ఆయన కుటుంబ సభ్యులు కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏటా అన్న సంతర్పణ నిర్వహిస్తారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇబ్రహీంపట్నం: కరెంట్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు గురువారం విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ సీతారాం తెలిపారు. ఖానాపూర్ వ్యవసాయ బావులు, బోర్లకు, చర్లపటేల్‌గూడ, నెర్రపల్లి గ్రామాలకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆదిబట్ల మున్సిపాలిటీలో..

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిబట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ ఫీడర్ మీద 11కేవీ లైన్‌కు తాకే చెట్ల కొమ్మలను ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తొలగిస్తారన్నారు. సాయికుటీర్‌విల్లాస్, వసంత కార్పొరేషన్ అపార్ట్‌మెంట్, సాయితేజ ఎలైట్, ఆర్‌ఆర్‌ఆర్, రోచిస్మతి, పోలీస్‌స్టేషన్, ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

తుర్కయంజాల్ పరిధిలో..

తుర్కయంజాల్: తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎంవీఎస్‌ఆర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కమ్మగూడ, ఎంఎల్‌ఆర్ కాలనీ, బృందావనం కాలనీ, కొత్తగూడ, శ్రీపురం కాలనీ, బాలాజీ హోమ్స్, వెంకటేశ్వర కాలనీ, ప్లాటినం సిటీ, రాజలక్ష్మీ నగర్, కింగ్స్ వే, లిబ్రా షెల్టర్స్, వెంకటాద్రి నివాస్, ఏఎంఆర్ కాలనీ, కృష్ణా హోమ్స్, సెవన్ హీల్స్, సిద్ధార్థ కాలనీ తదితర ప్రాంతాల్లో నిలిపివేయనున్నట్లు ఏఈ తెలిపారు.

నిత్యావసర సరుకుల అందజేత



చిన్నారులతో నాగరాజు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని గౌరెల్లిలో యువత ఫౌండేషన్‌లో అనాథ చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు, మాజీ వార్డు సభ్యుడు చెంచల నాగరాజు నిత్యావసర సరుకులు అందజేశారు. తన తండ్రి నరసింహ జ్ఞాపకార్థం బుధవారం 50 మంది చిన్నారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో సైతం ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తపస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు



నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఉపాధ్యాయులు

కడ్తాల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తపస్ కడ్తాల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి కాశీరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు సెలవు దినాల్లో సర్వే నిర్వహించకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా మహిళా ప్రముఖ్ సుమరంజిత, సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపస్ మండల అధ్యక్షుడిగా సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడిగా భాస్కర్, మహిళా కన్వీనర్‌గా మాధవి, మహిళా కార్యదర్శిగా గౌరిలను ఎన్నుకున్నారు.

ముమ్మరంగా సమగ్ర కుటుంబ సర్వే



ఇబ్రహీంపట్నంలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్



కడ్తాల్: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుజాత



ఆమనగల్లులో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వసంత

పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు

ఇబ్రహీంపట్నం: సమగ్ర కుటుంబ, కులగణన ఇంటింటి సర్వే బుధవారం ప్రశాంతంగా కొనసాగింది. ఎప్పటికప్పుడు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, ఈబీ సూపర్‌వైజర్లు సర్వేను పర్యవేక్షిస్తున్నారు. అక్కడక్కడ నాలుగైదు కుటుంబాల యాజమానులు సమాచారం ఇచ్చేందుకు నిరాకరించినట్లు అధికారులు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల్లో మొదటి రోజు 290 ఇండ్లను, రెండోరోజు 760, మూడో రోజు 709, నాలుగో రోజు 756, ఐదో రోజు 804 ఇళ్లను ఎన్యుమరేటర్లు సర్వే పూర్తి చేశారు.

మున్సిపాలిటీలో 33.75 శాతం

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 33.75 శాతం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయిందని కమిషనర్ రవీంద్రసాగర్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 7,868 ఇళ్లకుగాను 2,576 ఇళ్లకు ఎన్యుమరేటర్లు వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వెల్లడించారు. సర్వే డాటాను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు గురునానక్ కాలేజీలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు సర్వే పనితీరును పరిశీలిస్తూ పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

నిర్లక్ష్యం తగదు

ఆమనగల్లు: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యం వహించకూడదని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత సూచించారు. పట్టణంలోని పలు కాలనీలలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు.

సర్వేకు సహకరించండి

కడ్తాల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని ఎంపీడీఓ సుజాత అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు కొండ్రిగానిబోడ్, పెద్దారెడ్డి చెరువు తండాల్లో ఎంపీడీఓ పర్యటించి, సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న తీరును ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజేశ్వరి, కార్యదర్శి రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

'అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దు'

కందుకూరు: రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మీడియా కో-ఆర్డినేటర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యక్తిగత రాజకీయాల కోసం ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధికి ఆటంకం కలిగించి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని ఎమ్మెల్యే సబితారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. ఆమె మంత్రిగా కొనసాగిన సమయంలో వేలాది ఎకరాల భూములను రైతుల నుంచి వారి అభిష్టానికి వ్యతిరేకంగా సేకరించిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. నేడు వారే సంతాప సభ పెట్టినట్లుగా పెట్టి రైతుల మెదళ్లలో విషాన్ని నింపుతున్నారన్నారు. ప్రపంచస్థాయిలో పోటీపడేలా ఫ్యూచర్ ఫోర్త్ సిటీని నిర్మించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పించి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు నిర్మాణానికి పూనుకున్నారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కుటీల బుద్ధితో రైతులను రెచ్చగొట్టి అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో అవినీతి, అరాచకం దోపిడీ చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

దాతల కృషితో బడికి రంగులు



ముస్తాబైన ఎన్కెపల్లి పాఠశాల

- నేడు బాలల దినోత్సవానికి ముస్తాబైన ఎన్కెపల్లి పాఠశాల

మొయినాబాద్‌రూరల్: దాతల ప్రోత్సాహం,కృషితో ఎన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు బాలల దినోత్సవానికి కొత్త రంగులు, బొమ్మలతో ముస్తాబైందని పాఠశాల హెచ్‌ఎం జి.లక్ష్మారెడ్డి, ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యూ.పోచయ్య అన్నారు. మండల పరిధిలోని ఎన్కెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్‌లాండ్ వారి దాతృత్వం, ఐ వలంటీర్ సహకారంతో గోడలపై వైట్‌వాష్, రంగు రంగుల డిజైన్స్, వివిధ మార్గదర్శకాల పదాలు, కొటేషన్స్‌తో ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. దాతల సహకారం విద్యార్థులు, గ్రామస్తులు ఎప్పటికి మరచిపోలేరని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు దాతల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధికంగా పేద విద్యార్థులు చదువుతున్నారని, దాతలు వారి ఉన్నత చదువులకు సహకరించాలని కోరారు. బాలల దినోత్సవానికి ముస్తాబు చేయించడం సంతోషకరమని లక్ష్మారెడ్డి, పోచయ్యలు పేర్కొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ కోటర్స్ కాలనీలో బుధవారం మేయర్ చిగురింత పారిజాత సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అన్ని డివిజన్‌లలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తిచేసి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, డీఈఈ నర్సింహారాజు, నాయకులు ఎర్ర జైహింద్‌కుమార్, టేకుల సుధాకర్‌రెడ్డి, యాద య్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఆమనగల్లు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి



తలకొండపల్లి: రాంపూర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి క్వింటాల్‌కు రూ.500 బోనస్ పొందాలని ఆయన సూచించారు. మాడ్గుల మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకుని మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన కోరారు. రైతులను మోసగించే దళారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మావతి, సీఐ జగదీశ్, వ్యవసాయాధికారి అరుణకుమారి, సెర్ప్ డీపీఎం నర్సింహులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, సభ్యులు కరుణమ్మ, యాదమ్మ, సీసీలు యాదయ్య, వెంకటయ్య, పోచయ్య, శ్రీశైలం, మల్లేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.


రాంపూర్‌లో కొనుగోలు కేంద్రం

తలకొండపల్లి: రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మండల పరిధిలోని రాంపూర్‌లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి క్వింటాల్‌కు అదనంగా రూ.500 పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహ, నయీమోద్దీన్, యాదయ్య, వెంకటయ్య, అంజయ్యగుప్తా, రవీందర్‌యాదవ్, ఏఓ రేణుక చక్రవర్తి, హరిమోహన్ రెడ్డి, కృష్ణ, తిరుపతి రెడ్డి, అజీజ్, నర్సింహ, కృష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో లాభాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని ఎర్రకుంట చెరువు, చంద్రధనలోని నల్ల చెరువు, రాంపూర్‌లోని సూర్యారావు చెరువులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక మత్స్యకారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేప పెంపకంతో మత్స్యకారులకు ఉపాధి లభించనుందన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా చేపల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు.

వివాహ వేడుకలకు హాజరైన కేటీఆర్



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్‌లో సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుడు డబ్బికార్ శ్రీనివాస్ సోదరుడి కుమార్తె వివాహానికి బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. మరో రెండు వివాహాలకు సైతం హాజరై నవ వధూవరుడులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.